ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ 17.01.2025 సమయం. 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** ఈరోజు రాష్ట్రపతి భవన్ లో 2024 జాతీయ క్రీడా అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు.

**2.** విశాఖపట్నంలో రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ పునరుద్ధరణ కోసం 11 వేల 440 కోట్ల రూపాయల ప్యాకేజికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపిందని మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు.

**3.** రష్యా ఘర్షణలో ఆ దేశ సైన్యంలో పనిచేస్తున్న భారతీయుల్లో ఇప్పటి వరకు మొత్తం 12 మంది మరణించగా, 16 మంది జాడ తెలియడం లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు.

**4.** పాకిస్తాన్ లో 190 మిలియన్ పౌండ్ల అల్-ఖాదిర్ ట్రస్ట్ కేసులో మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ కు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించారు.

**SPORTS AWARD:**

ఈరోజు రాష్ట్రపతి భవన్ లో 2024 జాతీయ క్రీడా అవార్డుల ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేశారు . ప్రపంచ చెస్ ఛాంపియన్ డి గుకేశ్ , పారిస్ ఒలింపిక్స్ లో రెండు పతకాల విజేత మను భాకర్, భారత హాకీ బృందం కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్ , పారిస్ పారాలింపిక్స్ లో బంగారు పతక విజేత ప్రవీణ్ కుమార్‌లకు మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న అవార్డును రాష్ట్రపతి అందజేశారు. పారా షూటింగ్ కోచ్ సుభాష్ రాణా,షూటింగ్ కోచ్ దిపక్ దేశ్ పాండే, హాకీ కోచ్ సందీప్ సాగ్వాన్, బ్యాడ్మింటన్ కోచ్ ఎస్. మురళీ ధరన్, ఫుట్ బాల్ కోచ్, ఆర్మాండో ఆగ్నాలో కొలాకో లకు ద్రోణాచార్య అవార్డులను అందజేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన ఇద్దరితో పాటు 32 మంది క్రీడాకారులకు అర్జున పురస్కారాలను ప్రదానం చేశారు. పారిస్ పారాలింపిక్స్ లో ప్రతిభ కనబరిచిన తెలంగాణ లోని వరంగల్ జిల్లా కల్లెడ గ్రామానికి చెందిన జీవాంజీ దీప్తి అర్జున పురస్కారం స్వీకరించారు. విశాఖపట్నానికి చెందిన యర్రాజీ జ్యోతి కూడా ఈ పురస్కారం అందుకున్నారు.

**NSD/DESK**

**VAISHNAV - RINL:**

విశాఖపట్నంలో ఉక్కు పరిశ్రమ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ పునరుద్దరణ కోసం 11 వేల 440 కోట్ల రూపాయల ప్యాకేజికి కేంద్ర ఆర్ధిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ ఆమోదం తెలిపింది. కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో ఈ విషయం తెలిపారు. దేశ ఉక్కు రంగంలో విశాఖ రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ ముఖ్యమైనదని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. దీని వల్ల ఆ సంస్థ ఉద్యోగులు, సంస్థతో సంబంధం ఉన్న ఇతరులు లబ్ది పొందుతారని వైష్ణవ్ అంటూ.....

**సౌండ్ బైట్ ... అశ్విని వైష్ణవ్**

**NSD**

**<u>షా ఎంపీ చట్టాలు</u>**

మధ్యప్రదేశ్‌లో మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలును కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు సమీక్షించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో అమిత్ షా న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు.

NSD

**<u>ఎల్ మురుగన్ సందర్శన - జగన్నాథ్‌పూర్</u>**

కేంద్ర సమాచార, ప్రసార శాఖ సహాయ మంత్రి డాక్టర్ ఎల్. మురుగన్ ఈరోజు ఝార్కండ్ లోని పశ్చిమ సింగ్‌భూమ్ జిల్లాలో ఆశావాహ జిల్లా కార్యక్రమాన్ని సమీక్షించారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా ఈరోజు రెండవ రోజున, మురుగన్ జగన్నాథ్‌పూర్ ఐటీఐ ని పరిశీలించారు. కేజ్ ఫిషరీస్-కరంజియాను కూడా సందర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో మన దేశం ప్రతి రంగంలోనూ పురోగతి సాధిస్తోందని ఈ సందర్భంగా డాక్టర్ మురుగన్ పేర్కొన్నారు.

NSD

**<u>ఛత్తీస్‌గఢ్- మావోయిస్టుల ఎన్‌కౌంటర్</u>**

ఛత్తీస్‌గఢ్‌లో నిన్న జరిగిన ఎన్ కౌంటర్ స్థలం నుంచి భద్రతా దళాలు 12 మంది మావోయిస్టుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నాయి. బీజాపూర్ జిల్లాలోని పమేడ్ , బాసగూడ ప్రాంతాలలో నిన్న ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఒకటవ నంబర్ పిఎల్‌జిఎ బెటాలియన్ , మావోయిస్టుల కేంద్ర ప్రాంతీయ కమిటీ లు ఈ ప్రాంతంలో ఉన్న ట్టు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లగా, అక్కడ ఎన్‌కౌంటర్ జరిగింది. సంఘటనా స్థలం లో

మావోయిస్టుల ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నారు. హతులైన నక్సలైట్లను గుర్తిస్తున్నారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు భద్రతా దళాల సిబ్బంది కూడా గాయపడ్డారు. గాయపడిన జవాన్ల పరిస్థితి ఆందోళనకరంగా ఉంది.

NSD

**MEA-BRIEFING**

రష్యా ఘర్షణలో ఆ దేశ సైన్యంలో పనిచేస్తున్న భారతీయుల్లో ఇప్పటి వరకు మొత్తం 12 మంది ప్రాణాలు కోల్పోగా, 16 మంది జాడ తెలియడం లేదని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తెలిపారు. ఈరోజు న్యూఢిల్లీలో మీడియా తో ఆయన మాట్లాడుతూ... కేరళకు చెందిన బినిల్ బాబు మరణం దురదృష్టకరమని , ఆయన కుటుంబానికి మంత్రిత్వ శాఖ సంతాపం తెలియజేసిందని అన్నారు. గాయపడిన మరో భారతీయుడు మాస్కోలోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నా రని వెల్లడించారు. రష్యన్ సైన్యంలో పనిచేస్తున్న 96 మంది భారతీయులను రష్యన్ సైన్యం డిశ్చార్జ్ చేసి వెనక్కి పంపిందని జైస్వాల్ తెలిపారు.

(S/B- రణధీర్ జైస్వాల్)

కాగా, బంగ్లాదేశ్ పరిస్థితిపై మాట్లాడుతూ... భారతదేశం ఆ దేశం తో స్నేహపూర్వక సంబంధాలను కోరుకుంటుందని జైశ్వాల్ చెప్పారు. అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ ప్రమాణ స్వీకారోత్సవంలో విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ మన దేశం తరపున పాల్గొంటారని రణధీర్ జైస్వాల్ తెలియజేశారు.

NSD

**CENTRE FOOD:**

ధరల పెరుగుదలను నియంత్రించి వివిధ వస్తువులను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చేందుకు నిత్యావసర వస్తువుల ధరలను కేంద్ర ప్రభుత్వం నిరంతరం పరిశీలిస్తోంది.

నిత్యావసర వస్తువులను వినియోగదారులకు అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని చర్యలను ప్రభుత్వ తీసుకుంటుందని కేంద్ర వినియోగదారుల, వ్యవహారాలు, ఆహారం, ప్రజాపంపిణి మంత్రిత్వ శాఖ పేర్కొంది. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ధాన్యాలు, ఉల్లిపాయల ధరలు ఈ సంవత్సరం పెరిగే అవకాశం ఉందని వెల్లడించింది.

**NSD**

**<u>చంద్ర ఆర్య- కెనడా ప్రధానమంత్రి</u>**

కెనడాలోని నేపియన్ పార్లమెంటు సభ్యుడైన భారత సంతతికి చెందిన చంద్ర ఆర్య ఆ దేశ ప్రధానమంత్రి పదవికి నామినేషన్ దాఖలు చేసిన తర్వాత చట్టసభలో, కన్నడంలో ప్రసంగించి కెనడా ప్రధానమంత్రి పదవికి అధికారికంగా బరిలోకి దిగారు. కర్ణాటకలోని తుంకూర్ జిల్లాకు చెందిన ఆర్య, కెనడాకు వెళ్లే ముందు ధార్వాడ్ నుండి ఎంబీఏ పూర్తి చేశారు. కాగా, ఈ వారం ప్రారంభంలో, కెనడా ప్రధానమంత్రి పదవికి తాను పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. ఇటీవల కెనడా ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడో రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు కానీ కొత్త నాయకుడిని ఎంపిక చేసే వరకు ఆ పదవిలో కొనసాగుతానని హామీ ఇచ్చారు.

NSD

**ఇమ్రాన్ ఖాన్ కు శిక్ష**

పాకిస్తాన్ లో 190 మిలియన్ పౌండ్ల అల్-ఖాదిర్ ట్రస్ట్ కేసు లో మాజీ ప్రధానమంత్రి ఇమ్రాన్ ఖాన్ కు 14 సంవత్సరాల జైలు శిక్ష విధించా రు. ఆయన భార్య బుష్రా బీబీకి 7 సంవత్సరాల జైలు శిక్ష విధించా రు. ఈ మేరకు తీర్పును న్యాయమూర్తి నాసిర్ జావేద్ రాణా ఈరోజు అడియాలా జైలులోని తాత్కాలిక కోర్టు గదిలో వెలువరించారు. జైలు శిక్షలతో పాటు , ఇమ్రాన్ ఖాన్ కు 1 మిలియన్ పాకిస్తానీ రూపాయలు, ఆయన భార్యకు 5 లక్షల పాకిస్తానీ రూపాయలు

జరిమానా కూడా విధించారు. ఫిబ్రవరి 2024లో వెలుగులోకి వచ్చిన ఈ కేసులో , ఇమ్రాన్ ఖాన్, ఆయన భార్య కలిసి బహ్రియా టౌన్ లిమిటెడ్ నుండి బిలియన్ల రూపాయలు , స్థలాన్ని తీసుకున్నారని వారిపై ఆరోపణ. ఇమ్రాన్ ఖాన్ 2023 నుండి వివిధ కేసులపై జైలులో ఉన్నారు.,

NSD

**పూణే-నాసిక్ హైవే ప్రమాదం**

ఈరోజు ఉదయం పూణే-నాసిక్ హైవేపై జరిగిన ప్రమాదంలో కనీసం తొమ్మిది మంది మరణించారు, ఒక టెంపో మినీవ్యాన్‌ను ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ సంఘటనలో నలుగురు మహిళలు, నలుగురు పురుషులు, ఒక పసిబిడ్డ మరణించారు. ఈ ఉదయం 10 గంటల ప్రాంతంలో నారాయణగావ్ సమీపంలో ఈ సంఘటన జరిగిందని పూణే రూరల్ పోలీస్ సూపరింటెండెంట్ పంకజ్ దేశ్‌ముఖ్ తెలిపారు.

NSD

## EVE-DELHI NOMINATIONS

70 మంది సభ్యులు గల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ఈరోజు తో ముగిసింది. వెయ్యి మందికి పైగా అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ చివరి రోజున , బిజెపి నుండి, శిఖా రాయ్, నీరజ్ బసోయా నామినేషన్లు వేశారు. ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన అవధ్ ఓజా, రాఖీ బిడ్లాన్, బందన కుమారి తదితరులు కూడా తమ నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ ఉపసంహరణకు సోమవారం చివరి తేదీ.

**NSD**

**CM:**

సింగపూర్ లో ఈరోజు నుండి మూడు రోజుల పాటు పర్యటిస్తోన్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఆ దేశ విదేశాంగ మంత్రి వివియన్ బాలకృష్ణతో సమావేశమయ్యారు.

మౌలిక వసతుల అభివృద్ధి, నీటి యాజమాన్యం, టూరిజం, విద్యా, నైపుణ్యాభివృద్ధి మొదలైన రంగాల్లో దీర్ఘకాలిక భాగస్వామ్యంపై ముఖ్యమంత్రి దృష్టి పెట్టారు. ఈ సమావేశంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబుతో పాటు ప్రతినిధి బృందం పాల్గొంది. ఈ సమావేశాల్లో ఆ దేశ సాంకేతిక విద్యా సంస్థతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు.

**PN**

**GAURAV DP-I 17.01.2025**
**VAISHNAW - RINL**

Cabinet Committee on Economic Affairs, CCEA has approved 11 thousand 440 crore rupees revival package for Rashtriya Ispat Nigam Limited (RINL). Information and broadcasting Minister Ashwini Vaishnaw told media in New Delhi, the revival package was cleared in yesterday's cabinet meeting. He said, RINL is an important company in the country's steel sector, located in Andhra Pradesh. Mr Vaishnaw said, with the help of this package, all the employees of RINL as well as all the people connected with the economic activities of RINL will be immensely benefited.

**(BYTE - Ashwini Vaishnaw)**

**<><>DIPENDRA/1653 HRS**

**GAURAV EP-I 17.01.2025**
**MEA-BRIEFING**

A total of 12 Indian nationals serving in the Russian Army have lost their lives so far in the conflict and 16 are still missing. Briefing the media in New Delhi today, Ministry of External Affairs Spokesperson Randhir Jaiswal said, death of Binil Babu of Kerala is unfortunate and the Ministry has conveyed condolences to the family. He said another Indian national who was injured is receiving treatment in a hospital in Moscow. Mr. Jaiswal said, 96 Indian nationals serving in the Russian Army have returned and been discharged by the Russian Army so far.

**(S/B- Randhir Jaiswal)**

On the situation in Bangladesh, the Spokesperson said, India wants friendly relations with Bangladesh. He said, Foreign Secretary visited Bangladesh reiterating that India wants to move in the positive direction. Mr. Jaiswal informed that External Affairs Minister Dr. S Jaishankar will represent

India at the swearing off ceremony of US President elect Donald Trump.

**(S/B- Randhir Jaiswal)**

On the sanctions imposed on Russian oil imports by the US, MEA Spokesperson Randhir Jaiswal said, India is in touch with the US authorities to clarify issues about the impact on Indian entities. He said, India’s oil purchases have been and always are guided by the country's energy security requirements.

**(S/B- Randhir Jaiswal)**

Earlier briefing on the Singapore President’s visit to India, Secretary (East) of Ministry of External Affairs Jaideep Mazumdar said, work is underway on an energy corridor called the Energy Hydrogen Corridor between India and Singapore along with the eastern part of the country in Tuticorin and Pradeep.

**<><><> Bhupendra/1652 HRS**

**HIMANI RANA : PAWAN DP-I 17.01.2025**

**REV. PUNE-NASHIK HIGHWAY ACCIDENT**

At least nine people died today morning in an accident on the Pune-Nashik Highway when a tempo collided with a minivan, which then crashed into a stationary bus. **Four women, four men and a small baby have died in the incident. It took place near Narayangaon around 10am.** The incident took place near Narayangaon around 10am. The minivan was traveling towards Narayangaon when it was struck from behind by the tempo, forcing it to collide with an empty bus parked on the roadside, according to Pankaj Deshmukh, Superintendent of Police, Pune Rural.

<><><>**MADHAV JAYBHAYE/PUNE/MAIL/1321 HRS**

**HIMANI RANA DP-II 17.01.2025**

**CHANDRA ARYA- CANADA PM**

Chandra Arya, an Indian-origin Member of Parliament of Nepean, Canada has officially entered the race for Prime Minister of Canada after filing nomination and addressing the House in Kannada. Arya, a native of Tumkur district in Karnataka, did his MBA from Dharwad before moving to Canada. Earlier this week, he announced that he was running for the position of Prime Minister of Canada. Recently Canadian Prime Minister Justin Trudeau announced to step down but assured to remain in the post till a new leader is selected.

**<><><>NEELAM/IANS/1319 HRS**
**HIMANI RANA : PAWAN DP-I 17.01.2025**

**CHHATTISGARH- MAOISTS ENCOUNTER**

In Chhattisgarh, after yesterday's encounter, security forces have recovered bodies of 12 Maoists from the spot. The encounter took place yesterday in the areas of Pamed and Basaguda in Bijapur district. According to the police, PLGA Battalion Number One and Central Regional Committee of Maoists were present in this area. After the encounter, some weapons of Maoists have also been recovered from the spot. The Naxalites killed by the police are being identified. Three security forces personnel were also injured during this encounter. The condition of the injured jawans is out of danger.

<><><>**VIKALP SHUKLA/RAIPUR/MAIL/1217 HRS**

**HIMANI RANA DP-I 17.01.2025**
**SHAH MP LAWS**
Union Home Minister Amit Shah today reviewed the implementation of three new criminal laws in Madhya Pradesh. Mr Shah had a meeting with a delegation led by Madhya Pradesh Chief Minister Mohan Yadav in New Delhi. The meeting was attended by Home Secretary Govind Mohan and other senior officials.
**BHANU/DIWAKER/1256**

**HIMANI RANA : PAWAN DP-I 17.01.2025**
**L MURUGAN VISIT - JAGANNATHPUR**
Union Minister of State for Information and Broadcasting, Dr. L. Murugan, is reviewing the Aspirational District Program in the West Singhbhum district today. On the second day of his three-day visit, Mr. Murugan inspected the ITI Jagannathpur. He also visited the Kej Fisheries-Karanjia. During his visit, he stated that under the leadership of Prime Minister Narendra Modi, our country is making progress in every sector. He emphasized that we are moving rapidly towards achieving the goal of a developed India.
<><><> **SHILPI/RANCHI/MAIL/1355 HRS**

**GAURAV EP-I 17.01.2025**

**EVE-DELHI NOMINATIONS (V/C)**

Nomination process for 70 member Delhi Assembly has ended today with over one thousand candidates filing their nominations. On the last day of nomination today, from BJP's side, Shikha Rai and Neeraj Basoya have filed their nominations. Awadh Ojha, Rakhi Bidlan and Bandana Kumari of Aam Aadmi Party among others also filed their nominations. Monday is the last date for the withdrawal of candidature. More from our correspondent.

**V/C BHANU/SAKLEN (E/H NETIA)**

***With the end of the nomination, the candidates from Aam Aadmi Party, BJP, Congress as well as small parties and independents have intensified their campaign by holding padyatras and door-to-door meetings to seek support in their favour. Senior BJP leader Anurag Singh Thakur party MP Bansuri Swaraj, and several Delhi BJP leaders campaigned in various parts of the city in favour of party candidates. Senior AAP leader and Punjab Chief Minister Bhagwant Mann and other Aam Aadmi Party leaders also organised road-shows and padytaras in the National Capital. From the Congress side, Delhi Congress President, Devendra Yadav and others also hit the ground. After a series of promises by ruling Aam Aadmi Party and Congress in this assembly polls, BJP today also unveiled a set of promises related to pension, LPG cylinders and financial benefit to poor women to attract voters.***

**DIWAKER/BHANU/1750**

**HIMANI RANA DP-II 17.01.2025**

**IMRAN KHAN SENTENCED**

The Former Prime Minister of Pakistan, Imran Khan has been sentenced to 14 years in prison in connection with the 190 million pound Al-Qadir Trust case. His wife, Bushra Bibi, has been sentenced to 7 years in jail. The verdict was delivered by Judge Nasir Javed Rana today in a makeshift courtroom at Adiala Jail, where tight security was in place. Along with the prison terms, fines of 1 million Pakistani rupees for Imran Khan and 500,000 Pakistani rupees for his wife were also imposed. The case, which emerged in February 2024, involves allegations that Mr. Khan and Ms. Bibi received billions of rupees and land from Bahria Town Ltd. They are accused

of legalizing 50 billion Pakistani rupees, which was previously identified and returned to Pakistan by the UK during Imran's tenure as Prime Minister. Imran Khan had been in prison since 2023 for various legal cases, which he maintains are politically motivated. In 2023, he was acquitted in the Toshakhana and Iddat cases. The National Accountability Bureau (NAB) had filed a corruption reference against him and several others in relation to the Al-Qadir University Trust. The NAB alleges that Mr. Khan played a key role in the unlawful transfer of state funds into an account for Bahria Town's land payments, and that he intentionally withheld information despite multiple chances to explain.

**<><><>NEELAM/NET/1259 HRS**